క్లుప్తంగా

108లో ప్రసవం



మగశిశువుతో కుటుంబీకులు, ఈఎంటీ

ఇంద్రవెల్లి: సిరికొండ మండలంలోని పొచ్చంపల్లి గ్రామానికి చెందిన గర్భిణి సిడాం రేణుకబాయి 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. పైలట్ ఆత్రం అశోక్, ఈఎంటీ కృష్ణ కథనం ప్రకారం.. మంగళవారం ఆమెకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అందించిన సమాచారంతో అక్కడికి వెళ్లాం. ఆమెను ఇంద్రవెల్లి మండలం పిట్టబొంగరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు వచ్చాయి. రోడ్డు పక్కనే వాహనాన్ని ఆపి ఈఎంటీ.. ఆమెకు ప్రసవం చేయగా మగశిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలను పిట్టబొంగరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

బాలిక కుటుంబానికి పరిహారం ఇవ్వాలి



పరామర్శిస్తున్న సంగెపు బొర్రన్న

బజార్‌హత్నూర్: పిప్రి గ్రామ సమీపంలో కాంక్రేట్ క్రషర్ క్వారీ గుంతలో పడి సోమవారం మృతి చెందిన బాలిక సంజన కుటుంబానికి రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పిప్రి గ్రామ సమీపంలోని క్వారీలో ఘటన స్థలాన్ని పరిశీలించారు. చత్తీస్‌ఘడ్ నుంచి బతుకుదెరువు కోసం వచ్చి మృతిచెందిన బాలిక సంజన కుటుంబ సభ్యులను పరామర్శించారు. బొర్రన్న మాట్లాడుతూ పిప్రి సమీపంలోని కాంక్రేట్ క్రషర్ అనుమతి గడువు ముగిసిన అక్రమంగా క్రషర్‌ను నడుపుతున్నారని, యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆశిష్, వినోద్, మారుతి ఉన్నారు.

'కొండా లక్ష్మణ్' జయంతిని అధికారికంగా నిర్వహించాలి

బోథ్: స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఈనెల 27న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పద్మశాలి సంఘం సభ్యులు కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. రాష్ట్రం కోసం పోరాడిన మహనీయుడని, ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలన్నారు. పట్టణ అధ్యక్షుడు మెరుగు భోజన్న, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సురేందర్, చంద్రమోహన్, కిరణ్, పోశెట్టి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

గణనాథుల వద్ద ఎమ్మెల్యే పూజలు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని సుభాష్‌నగర్, విద్యానగర్, పాత ఎస్సీకాలనీ, సోనార్ గల్లీ, శక్కరి ప్యాక్టరీ కాలనీల్లో గణేశ్ మండపాల వద్ద ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మంగళవారం పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, నాయకులు శిరీష్‌రెడ్డి, పాండురంగ్, సర్వదే రమేశ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని పలు గణేశ్ మండపాల వద్ద ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఫ్రెండ్స్ యూత్ గణేశ్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నేరడిగొండ: మండలంలోని రాజుర గ్రామంలో గణనాథుడిని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆయన స్వగ్రామమైన రాజురకు మంగళవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్నారు. గణేషుని నిమజ్జనం సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టి గ్రామస్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు. నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

- మండల కేంద్రంలోని పొచమ్మ గణేశ్ మండలి, లయన్స్, ఫ్రెండ్స్ గణేశ్ మండలి వద్ద మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డూ వేలం వేశారు. గణేశ్ మండలి వద్ద ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన్ను నిర్వాహకులు సన్మానించారు.

దాడి చేసిన యువకుడిని అరెస్టు చేయాలి

తాంసి: మండలంలోని హస్నాపూర్‌లో సోమవారం రాత్రి గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో తమపై దాడి చేసిన యువకుడు దినేష్‌ను అరెస్టు చేయాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మూకుమ్మడిగా కలిసి వచ్చి తాంసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్సై శివరాం.. సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకుంటామన్నారు.

జాతీయ జెండా రెపరెపలు

- జిల్లావ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవం



ఇంద్రవెల్లి: జెండావిష్కరిస్తున్న ఈవో సంజీవ్‌రావు



కైలాస్‌నగర్: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కంది శ్రీనివాస రెడ్డి



భీంపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో..



తాంసి పంచాయతీ కార్యాలయంలో..

తాంసి/ఇచ్చోడ/బజార్‌హత్నూర్/ఇంద్రవెల్లి/సిరికొండ/బోథ్/బేల/కైలాస్‌నగర్/నార్నూర్/తలమడుగు: జిల్లావ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

- జిల్లా కేంద్రంలోని కంది క్యాంపు కార్యాలయం ప్రజాసేవభవన్‌లో కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పార్టీ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి , గుడిపెల్లి నగేష్, కలాల్ శ్రీనివాస్, కందుల సుకేందర్ తదితరులు పాల్గొన్నారు.
- భీంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ హరిదాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గోపాలకృష్ణరెడ్డి, పీహెచ్‌సీలో డాక్టర్ నికీల్‌రాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీవో అతుల్, ఏపీవో సంగీత ఉన్నారు.
- తాంసి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ లక్ష్మి, మండల పరిషత్, పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి, ఎంపీడీవో మోహన్ రెడ్డి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీకాంత్, సహకార సంఘం కార్యాలయంలో సీఈవో కేశవ్‌తో కలిసి వైస్ చైర్మన్ ధనుంజయ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుదర్శన్, పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రావ్యవాణి, బండల్ నాగపూర్‌లోని గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అనుమతి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.
- బజార్‌హత్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ వెంకన్న, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సునిల్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సంగీత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అప్పారావ్ జాతీయ జెండావిష్కరించారు.
- ఇంద్రవెల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, పీఏసీఎస్‌లో చైర్మన్ మారుతి డొంగ్రె, గ్రంథాలయలో గ్రంథాలయ అధికారి కాంబ్లే వెంకటి, మేజర్ పంచాయతీ ఆవరణలో ఈవో సంజీవ్‌రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో భాస్కర్ మొక్కలు నాటారు.
- ఇచ్చోడ, సిరికొండ, నార్నూర్‌చ, తలమడుగు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.
- బోథ్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రమేశ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్‌చందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జీవన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కమిటీ కార్యాలయంలో చైర్మన్ గంగారెడ్డి జాతీయ జెండావిష్కరించారు.
- బేల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిడాం వామన్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్‌కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



బజార్‌హత్నూర్: ఆదర్శ పాఠశాలలో..



ఇచ్చోడ: ముఖరా(బి) పంచాయతీలో..



బేల: జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ వామన్‌రావు

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

- ఎంపీ గోడం నగేశ్



మిఠాయిలు తినిపించుకుంటున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఆదిలాబాద్: ప్రదాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎంపీ గోడం నగేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రధాని జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పాల్గొన్నారు. పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంచిపెట్టారు. బీజేపీ నాయకులు లాలమున్న, జోగు రవి, వేదవ్యాస్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బేల: మండలకేంద్రంలోని శివాజీ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు కేక్ కట్ చేశారు. మోదీ కటౌట్ వద్ద సంబురాలు జరుపుకొన్నారు. మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, నాయకులు బోనిగిరివార్ గణేశ్, తాక్రే సందీప్, రామెల్లి మోరేశ్వర్, బర్కాడే రాము, పోత్రాజ్ నవీన్, జీవన్ పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. సొనాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు రైల్వేబోర్డు సభ్యులు సౌండ్‌సిస్టమ్‌ను విరాళంగా అందించారు. ఉపాధ్యాయులు, బీజేపీ మండల అధ్యక్షులు బోరె రవీందర్, లడేవార్ తుకారం, పిడుగు అశోక్‌రెడ్డి, జక్కుల వెంకటేశ్, విజయ్, జుగాదిరావ్, రోహిత్, శివ, వెంకటేశ్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన వైద్యులు

- బోథ్ సీహెచ్‌సీలో సిబ్బందిపై ఇటీవల పలువురి దురుసు ప్రవర్తన
- కలెక్టర్‌కు ఫిర్యాదు



నల్లబ్యాడ్జీలు ధరించి విధులు బహిష్కరించిన సిబ్బంది

బోథ్: బోథ్ సీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న వైద్యుడు, సిబ్బందిపై ఈనెల 15వ తేదీ రాత్రి పలువురు దురుసుగా ప్రవర్తించి, భయభ్రాంతులకు గురిచేశారు. మంగళవారం వైద్యులు, వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులు బహిష్కరించారు. అకారణంగా దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించారని సిబ్బంది పేర్కొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్ర ప్రసాద్‌తోపాటు పలువురు వైద్యులు, సిబ్బంది మంగళవారం జిల్లా కలెక్టర్ రాజార్షి షాను కలిసి తమకు భద్రత కల్పించాలని కోరారు. ఆసుపత్రిలో ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. సరిపడా వైద్య సిబ్బందిని నియమించాలని, భవన నిర్మాణ పనులు ఆగిపోయాయని, దీంతో ఉన్న భవనంలో విధుల నిర్వహణ కష్టతరంగా మారిందని వివరించారు. కాగా, ఆసుపత్రిలో జిల్లా ఎస్పీతో మాట్లాడి ఔట్‌పోస్టు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపినట్లు వారు పేర్కొన్నారు. వైద్యుల నియామకం, భవన పనులు పూర్తిచేసేందుకు అధికారులతో మాట్లాడతామని కలెక్టర్ పేర్కొనట్లు సూపరింటెండెంట్ తెలిపారు.

ఖోఖో విజేతలకు అభినందనలు



అభినందిస్తున్న ఎమ్మెల్యే పీవో

ఉట్నూర్‌రూరల్: హైదరాబాద్‌లో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో విజేతలుగా నిలిచిన గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల ఉట్నూర్ విద్యార్థులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా మంగళవారం అభినందించారు. క్రీడాకారులు సిడాం శంకర్, సురేందర్, అక్షయ్, శివసాయి, యాదవ్‌రావ్, శివ చరణ హన్మంతులతోపాటు కోచ్ శివ కృష్ణను ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో అభినందించారు. సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఎఫ్‌డీఓ భీంరావు, ఏపీవో వసంత్‌రావు, జిల్లా క్రీడల అధికారి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

'విమోచనం పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం'



మాట్లాడుతున్న మల్లేశ్

ఎదులాపురం: విమోచనం పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరిట ఉత్సవాలు జరపడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బీజేపీ చరిత్రను వక్రీకరించకుండా ప్రజలకు పోరాట వాస్తవాలు వివరించాలని పేర్కొన్నారు. నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల, ఆర్.సురేందర్, నాయకులు లింగాల చిన్నన్న, అగ్గిమల్ల స్వామి, పండుగ పొచ్చన్న, ప్రభు, ఆరిఫా పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విశ్వకర్మ జయంతి

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర ఆలయంలో విశ్వకర్మ జయంతిని స్వర్ణకార-విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హాజరై పూజలు చేశారు. కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగణంలోని కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరగా అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

బోథ్: బోథ్‌లో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఉపాధ్యక్షులు రూపేష్, పాపేష్, ప్రసాద్, రఘుపతి, సుధాకర్, రవి, నరేందర్, శ్రీనివాస్ మురళి, శంకర్ ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని పుకట్‌నగర్ కాలనీకి చెందిన పైడిమల్ల మల్లేశ్ (29) చికిత్స పొందుతూ మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే..ఈనెల 13న ఇంటివద్ద మల్లేశ్ పెట్రోల్‌పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించా డు. కుటుంబీకులు గమనించి ఉట్నూర్ ఆస్పత్రికి అక్కడి నుంచి రిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. మంగళవారం చికిత్స పొందుతూ మల్లేశ్ మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడు ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో హమాలీగా పనిచేసేవాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక బాబు ఉన్నారు.

వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధులకు దూరం

నేరడిగొండ: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని హెచ్ఈఓ పవార్ రవీందర్ అన్నారు. మంగళవారం నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని కుంటాల(కె) బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది 20 మంది విద్యార్థినుల రక్త నమూనాలు సేకరించారు. హెచ్‌ఏ నరేందర్‌రెడ్డి, సాయన్న, నర్సయ్య, ఏఎన్ఎం జ్యోతి, హాస్టల్ ఏఎన్ఎం అశ్విని, హెచ్ఎం అంబారావు, వార్డెన్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

బదిలీ ప్రిన్సిపాల్‌కు సన్మానం

బోథ్: బోథ్ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన ఉమేశ్‌రావు ఇటీవల కుంటాలలోని మోడల్ స్కూల్‌కు బదిలీ అయ్యారు. కాగా మంగళవారం బోథ్ మోడల్ స్కూల్‌లో ఆయన్ను సన్మానించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఐటీడీఏ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ముకునపల్లి జైపాల్ ఐటీడీఏ దినసరి ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. ఎస్సై మనోహర్ కథనం ప్రకారం.. జైపాల్ అనారోగ్యం కారణంగా ఈ నెల 14న ఆదిలాబాద్‌లో చికిత్స చేయించుకుంటున్నాడు. తిరిగి మంగళవారం ఇంటికి వచ్చి చూడగా తలుపు తాళం పగిలి, ఇంటి సామగ్రి చిందరవందగా పడేసి ఉంది. దొంగలు 3 తులాల ఆభరణాలు ఎత్తుకెళ్లారని బాధితుడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు అక్కడికి చేరుకుని డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేస్లాగూడలో వైద్యశిబిరం

ఇంద్రవెల్లి: మండలంలోని కేస్లాగూడలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న రోగులను గుర్తించి వైద్యపరీక్షలు చేశారు. వైద్య సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

'ఆదివాసీలకు అన్యాయం'

బేల: పోలీసులు ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆడ శంకర్ ఆరోపించారు. మండలకేంద్రంలోని కుమురం భీం చౌరస్తాలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత నెల రోజులుగా జాతీయ రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీల్లో కరోని(బి), చంపెల్లి గ్రామాలకు చెందిన ఆదివాసీల సెల్‌ఫోన్లు, బైక్‌లను లాక్కుంటున్నారని తెలిపారు. వారిని విడుదల చేయకుండా పోలీసుస్టేషన్‌లో పెట్టి వేధిస్తున్నారన్నారు. దీనిపై ఎస్సై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీటీసీ మడావి సకరాం, నాయకులు సిడాం కుషాల్ రావు, ఫక్రుపటేల్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

తలమడుగు: ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులతో మంగళవారం మానవహారంగా ఏర్పడ్డారు. తహసీల్దార్ రాజ్‌మోహన్, హెచ్ఎం, వెంకట్‌రావు, ఎంపీఓ. సుధీర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

'చరిత్రను వక్రీకరించే కుట్ర'

ఎదులాపురం: సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమేనని, ఇది చరిత్రను వక్రీకరించడమే పాలకుల ఎత్తుగడని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వెంకట నారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వామన్, గంగమ్మ, గణేశ్ పాల్గొన్నారు.

బైబై గణేశా

- ఘనంగా వినాయకుడి నిమజ్జనం
- శోభాయాత్రల్లో యువత నృత్యాలు



ఇచ్చోడలో శోభాయాత్ర ప్రారంభిస్తున్న ఎంపీ గోడం నగేశ్



నృత్యం చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న



హనుమాన్ మందిర్‌లో పూజలు చేస్తూ..

నార్నూర్: గణేశ్ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొమ్మిదిరోజులుగా భక్తుల పూజలందుకున్న గణనాథులు మంగళవారం నిమజ్జనానికి తరలివెళ్లారు. స్థానిక గాంధీ చౌక్ నుంచి మార్కెట్ మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో యువత, చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. హనుమాన్ మందిర్‌లో వినాయకుడికి మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, బీజేపీ నాయకుడు జ్ఞానోభా పుస్కర్, గ్రామపెద్దలు ప్రత్యేక పూజలు చేశారు. సీఐ రహీంపాషా ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

నిమజ్జనోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో మంగళవారం నిర్వహించిన వినాయక నిమజ్జనోత్సవ వేడుకల్లో మాజీమంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. అంతకుముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులతో కలిసి జోగురామన్న నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు.

భారీ బందోబస్తు మధ్య నిమజ్జనం ప్రారంభం

ఇచ్చోడ: మండల కేంద్రంలో మంగళవారం భారీ బందోబస్తు మధ్య వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా ఆదివాసీ, విఠలేశ్వర మందిర్, సుభాష్‌నగర్ గణేశ్ మండపాల వద్ద ఎంపీ గోడం నగేశ్ పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన్ను సత్కరించారు. అనంతరం శోభాయాత్రను ఎంపీ ప్రారంభించారు. ఈ శోభాయాత్రలో యువకులు నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. ఎల్లమ్మకుంట వద్ద ప్రత్యేక క్రేన్ ఏర్పాటు చేసి గణపతులను నిమజ్జనం చేశారు. ఇచ్చోడ, సిరికొండ, నేరడిగొండ ఎస్సైలు, వంద మంది బలగాలతో సీఐ భీమేశ్ బందోబస్తు నిర్వహించారు. జామమసీదు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. బుధవారం మధ్యాహ్నం వరకు నిమజ్జన కార్యక్రమాలు పూర్తి కానున్నాయి. కాగా, విద్యానగర్ కాలనీలో నిర్వహించిన లడ్డూ వేలంలో మామిడి విజయ్ రూ. 1.38 లక్షలకు దక్కించుకున్నారు. హిందువాహిని గణపతి మండపం వద్ద రూ 1.32 వేలకు లడ్డూని సొంతం చేసుకున్నాడు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



ఇంద్రవెల్లి: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

నార్నూర్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు తొడసం బండు మాట్లాడారు. ఆగస్టు 15 ఎంత ముఖ్యమో సెప్టెంబర్ 17 అంతే ముఖ్యమని అన్నారు. తెలంగాణ చరిత్రను ఉద్దేశపూర్వకంగా తొక్కి పెట్టి మహనీయుల చరిత్ర, బలిదానాలు, త్యాగాలను దాచడం దుర్మార్గమన్నారు. జిల్లా నాయకుడు రాథోడ్ భిక్షపతి పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విమోచన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. రాష్ట్ర యువనాయకుడు రాథోడ్ రితేష్.. జెండాను ఆవిష్కరించారు. రాజలింగు ఉన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: నిజాం నిరంకుశ పాలనలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలు కోల్పోయారని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. విమోచన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని నేతాజీ చౌక్‌లో మంగళవారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నిజాం నిరంకుశ పాలన 1948 సెప్టెంబర్ 17 నుంచి విముక్తి లభించిందని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతంతో నిజాం లొంగిపోయి తెలంగాణకు విమోచనం లభించిందన్నారు. నాయకులు నిఖిల్, అక్షయ్, కార్తిక్, సాయి పాల్గొన్నారు.

గురుకుల టీచర్ల సమ్మె బాట

ఆదిలాబాద్‌రూరల్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురుకుల టీచర్లు సమ్మె బాట పట్టారు. జిల్లా కేంద్రంలోని టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. గిరిజన గురుకుల ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్, నాయకులు మారుతి శర్మ, గోవర్ధన్, శంకర్, సురేష్, విశ్వనాథ్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ఇచ్చోడ: ప్రతిఒక్కరూ మొక్కలు మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి తెలి పారు. ఏక్ పేడ్ మాకే నామ్‌సే కార్యక్రమంలో భాగంగా మండలంలో ని ముఖరా(కె)లో పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ఈ కార్యక్రమం ఉంటుందని మాజీ సర్పంచ్ తెలిపారు. మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, పంచాయతీ కార్యదర్శి పురుషోత్తం, గ్రామస్తులు పాల్గొన్నారు.